


# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

గురువారం 20 నవంబర్ 2025 | పేజీలు : 10





మిగతా 2లో



ప్రజాజ్యోతి

19 Nov 2025 - Page 6

## ఇరుకు రోడ్లతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు

- పిచ్చి పొదల్లో సూచిక బోర్డులు.
- పట్టించుకోని సంబంధిత పోలీస్ అధికారులు.
- మూలమలుపులో సూచిక బోర్డులు కరువు.
- నాలుగు కిలోమీటర్లు 16 మలుపులు.
- హారం కొట్టడం మరిస్తే అంతే పరిస్థితి.
- తెర్పోల్ నుండి కొండాపూర్ వెళ్లే రహదారిలో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు.
- తెర్పోల్ గ్రామంలో రోడ్డుపై రాళ్లు పెట్టి వాహనదారులను ఇబ్బంది పెడుతున్న గ్రామస్తులు.

కొండాపూర్ ప్రజా జ్యోతి కొండాపూర్ మండల కేంద్రానికి వెళ్లే తెర్పోల్ నుండి కొండాపూర్ వెళ్లే రహదారి పిచ్చి మొక్కలతో పూర్తిగా మూసుకుపోయింది. సింగిల్ రోడ్ కావడంతో పిచ్చి మొక్కలు పెరగడంతో మర్చిపోయే వాహనాలు రాకపోకలకు ఇబ్బందికి గురవుతున్నాయి. నాలుగు కిలోమీటర్లు 16 మలుపులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్న సంబంధిత అధికారులు. ఉన్న సూచిక బోర్డులు ముళ్లపదల్లో దాగి ఉన్న సూచిక బోర్డులు మూలమలుపులో కరువైన సూచిక బోర్డులు. హారన్ కొట్టడం మరిస్తే అంతే పరిస్థితి కొండాపూర్ మండల కేంద్రం కావడంతో అవసరాలకు మండలానికి తాసిల్దార్ ఎంపీడీవో విద్యాశాఖ వైద్యశాఖకు వెళ్లాల్సిన బాధితులు రోడ్డుపై వెళ్లేందుకు నరకయాతన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెర్పోల్ గ్రామంలో రోడ్డు కబ్జా చేస్తున్న గ్రామస్తులు. రెండు రోజుల్లో రోడ్డు సమస్య పరిష్కారం చేస్తా అంటున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి. కొట్టుకుపోయిన కొండాపూర్ పెద్దవాగు రోడ్డు పై అర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం ఎందుకు? గత నెలల్లో కురిసిన అకాల వర్షాల వల్ల కొండాపూర్ పెద్దవాగు అలుగు ఎలడంతో తెర్పోల్ నుండి కొండాపూర్ వెళ్లే కల్వర్టు కొట్టుకపోయి కంకర, సిమెంట్ తేలుక పోయింది. అర్ అండ్ బి అధికారులు వెంటనే బ్రిడ్జ్ మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ఇప్పటికైనా ప్రజల సమస్యలు సంబంధిత పోలీస్ సిబ్బంది, అర్ అండ్ బి,పంచాయతీ శాఖ అధికారులు తగు చర్యలు గ్రామస్తులు రోడ్డుపై వెళ్లే వాహనదారులు కోరుతున్నారు.

# ఇరుక్కు రోడ్ల ఇబ్బందులు పరిష్కారం చేసిన పంచాయతీ కార్యదర్శి సతీష్

ప్రజా జ్యోతి ఎఫెక్ట్...

**రోడ్లపై ఇబ్బందిగా ఉన్న రాళ్లు చెత్తాచెదారాలు తొలగింపు.**

ప్రజా జ్యోతి దినపత్రికకు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు, ప్రయాణికులు



మిగతా 2లో

# పుస్తక పఠనం చేసి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి




# మహిళల ఉన్నతి.. తెలంగాణ ప్రగతి

మిగతా 2లో

## ఇరుకు రోడ్ల ఇబ్బందులు పరిష్కారం చేసిన పంచాయతీ కార్యదర్శి సతీష్


**కొండాపూర్** ప్రజా జ్యోతి కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి నుండి కొండాపూర్ వెళ్లే రహదారి మధ్యలో ఉన్న తేర్పోల్ గ్రామంలో ఇరుకు రోడ్లతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు అనే శీర్షిక ప్రజా జ్యోతి పత్రికలో ప్రచురించడం జరిగింది. తేర్పాల్ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి ఇబ్బందిగా ఉన్న రోడ్డును గ్రామపంచాయతీ ట్రాక్టర్ గ్రామపంచాయతీ సిబ్బంది సహాయంతో బుధవారం ప్రయాణికులకు ఇబ్బందిగా పెట్టిన రాళ్లను ఇసుక వివిధ చెత్తాచెదారం వంటి వాటిని గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లో వేసి సమస్య పరిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఓ వాహనం వెళ్తే మరో వాహనానికి దారి లేకుండా ఉండేది. ప్రజా జ్యోతి పత్రికలో వార్త రాయడం వల్ల మా గ్రామానికి ట్రాఫిక్ అంతరాయం లేకుండా స్కూల్ బస్సులు యధావిధిగా వెళ్లడానికి కృషిచేసిన ప్రజా జ్యోతి పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

## పుస్తక పఠనం చేసి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు



**మెదక్ ( ప్రజాజ్యోతి ) నవంబర్ 19 :** స్థానిక గ్రంథాలయంలో జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 6వ రోజు ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ, జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాత నాణేల సేకరణ ఎగ్జిబిషన్ తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మహిళల విజయాలను గుర్తించడం, వారికి సమానత్వం గురించి అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం. అని పేర్కొన్నారు గ్రంథాలయ వారోత్సవాల్లో మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం అనేది ఒక సంప్రదాయం, గా వస్తుందని ఇది గ్రంథాలయా లలో మహిళల పాత్ర మరియు ప్రాముఖ్యత ను గుర్తించడం కోసం చేస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను ఉపయోగించుకుని పుస్తక పఠనం చేసి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.

ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్ డిఓ రమాదేవి,సంబంధిత గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, కార్యదర్శి వంశీకృష్ణ, సిబ్బంది జె యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి ఆడబిడ్డలకు సారెగా ఇందిరమ్మ చీర

### రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 19: ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పైన..సచివాలయం నుండి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ప్రారంభమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా. వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామన్నారు.ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నా రు. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నా రు.ఒక పండగ వాతావరణం లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు.

మహిళల ఉన్నతి– తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ ్ఉండన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు.. వాటికి మహిళలను యజమానుల ను చేశామన్నారు.స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామన్నారు.

ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం

ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నా రు.కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళు తోందన్నారు.

పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఇవాల్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు.మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నా రు.కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింద న్నారు.వీసీ అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులతో మహిళా సమాఖ్య వారితో మాట్లాడుతూ

జిల్లా లో ఉన్న 13 వేల స్వయం సహాయక సంఘాలలో 1, లక్ష 35 వేల మంది సభ్యులు ఉన్నారని. ఇందిరమ్మ చీరల పంపిణీ జరగాలన్నారు.ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో జరుపుకోవాలన్నారు.

మండల స్థాయి, గ్రామ స్థాయి లో ఒక కమిటీ ని ఏర్పాటు చేసి చీరల పంపిణి సజావుగా జరగాలన్నారు.

ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గా నికి ఒక అధికారిని నియమిస్తా మన్నారు.ప్రతీ గ్రామం లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను,ప్రతీ గోదాం కి ఇంచార్జి లను పెట్టాలన్నారు.

చీరల పంపిణీ చేయగానే సంబంధిత మహిళ అక్విటెన్స్ ను, ఫేషియల్ రికగ్నైజేషన్ వివరాలని పంపించాలని జిల్లా, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులకు కలెక్టర్ తెలిపారు.ఈ వీసీ లో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య డీపీఎం లు, ఏపీఎం లు, జిల్లా,మండల సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన వితరణ ఏర్పాటుచేసిన రామగారి సంతోష్ కుటుంబం



**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 19:**
మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానంలో ఉంటున్న మాలాధారణ పొందిన అయ్యప్ప స్వాములకు మండల కేంద్రానికి చెందిన రామ గారి సంతోష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ నుండి డిసెంబర్ 31వ తేదీ వరకు నిత్యాన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. బుధవారం నాడు కుటుంబ సభ్యులతో కలిసి రామగారి సంతోష్,శివ్వంపేట అయ్యప్ప స్వామి సన్నిధానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా రామగారి సంతోష్, మాట్లాడుతూ.,,శ్రీ అయ్యప్ప స్వామి దీవెనలు తమ కుటుంబానికి ఉండాలనీ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని శ్రీ అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్నిధానం గురు స్వామి ఇసుగారి అరుణ్,గురుస్వాములు వజ్జ శ్రీనివాస్,శెట్టిపల్లి రాములు,వెల్దుర్తి యాదగిరి,సందీప్,తో పాటు మరో 20 మంది అయ్యప్ప స్వాములు ఉంటున్నారు. మాజీ సర్పంచ్ పార్వతి సత్యం,బజరంగి అంజి,బొల్లు రమేష్,చింత స్వామి తదితరులు ఉన్నారు.

## శివ్వంపేట లో ఘనంగా స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 19:**
మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధాని దివంగత ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కుల చౌరస్తా వద్దగల స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై దివంగత భారత దేశ ప్రధాని ఇందిరాగాంధీ విశేషంగా కృషి చేశారని వారు గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,ప్రముఖ సంఘ సేవకులు,సీనియర్ నాయకులు బండారి గంగాధర్,నాయకులు వారాల గణేష్,మల్లవరం వెంకటరెడ్డి,మన్నె నర్సింలు,ప్రహల్లాద్ చారి,మంతూరి రమేష్,తిరుపతి రాథోడ్,శివ ప్రసాద్ గౌడ్,రాజిరెడ్డి,కుమ్మరి నాగరాజు,బిజిలిపురం సత్తయ్య, కమలయ్య గారి వెంకటేష్,దావూద్, గొల్ల రవి,ఇసారపు రాజు గౌడ్, మల్లేష్ యాదవ్,లస్కరి ఆంజనేయులు,సరిగారి హరి, తదితరులు ఉన్నారు,



# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగడానికి సైన్స్ ఫెయిర్ దిక్సూచి అవ్వాలి

## ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి, ఎంపీ కూతురు ట్రస్ట్ చైర్మన్ శివాని



**నారాయణఖేడ్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా**
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఈ-తక్షిల పాఠశాలలో మంగళవారం జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి ,ఎంపీ కూతురు షేట్కార్ ట్రస్ట్ చైర్మన్ శివాని షేట్కార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి, శివాని షేట్కార్ ్లడుతూ.....విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగడానికి సైన్స్ ఫెయిర్ దిక్సూచి అవ్వాలన్నారు. ఖేడ్ నియోజకవర్గంలోని విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి ప్రతిభ చాటుకున్నందుకు అభినందిస్తున్నానన్నారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్‌ల ద్వారా విద్యార్థులు మరింత జ్ఞానం పెంపొందించుకుంటారని,,శాస్త్ర సాంకేతిక రంగంపై ఆసక్తి పెరిగి భవిష్యత్తులో గొప్ప విజయాలు సాధిస్తారన్నారు. ఖేడ్ ప్రాంతం విద్యార్థుల్లో నూతన ఉత్యేజం వచ్చిందని శాస్త్రవేత్తలు ఎదగడానికి ముందడుగు లాంటిదన్నారు. విద్యార్థులు తండోపతండాలుగా సైన్స్ పేయర్ ని తిలకిస్తుంటే ఖేడ్ ప్రాంతం నుండి పోటీ ప్రపంచానికి తీర్చిదిద్దే విధంగా ఈ ప్రాంతం నుండి శాస్త్రవేత్తలు అవ్వడానికి దోహదపడుతుందన్నారు. విద్యార్థుల ప్రాజెక్టులు అద్భుతంగా ఉన్నాయని సమాజానికి ఉపయోగపడే విధంగా మీ కృషి ఉండాలని తెలిపారు. విద్యార్థుల నృత్యకార్యక్రమలు బాగున్నాకన్నారు. ఇదే స్ఫూర్తి తోని తీసుకుని ముందు కెళ్ళాలన్నరు. ఈ కార్యక్రమాన్ని మా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిర్వహించడంలో సహకరించిన జిల్లా కలెక్టర్ కి, జిల్లా విద్యా అధికారులకు, మా ప్రాంత లకు, ఉపాధ్యాయులకు మా నియోజకవర్గ ప్రజల తరఫున మరియు విద్యార్థుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ తక్షిల కరస్పాండెంట్ శరత్ కుమార్, ఖేడ్ మండలానికి చెందిన ఎంఈఓ లు లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా

# భక్తి మార్గం తోనే దైవాన్ని చేరుకోగలం

## కాశీకి వెళుతూ శ్రీ సహకార ఆంజనేయ స్వామిని దర్శించుకున్న శ్రీశ్రీశ్రీమాధవనంద సరస్వతి స్వామి

**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 19**
తెలంగాణ ప్రాంతంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామపంచాయతీ పరిధిలో గల దట్టమైన అటవీ ప్రాంతంలో వెలసిన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం నాడు రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవనంద స్వామి శ్రీ సహకారా ఆంజనేయస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, శ్రావణమాసం చివరి బుధవారం కావడంతో శ్రీశ్రీశ్రీ మాధవనంద స్వామి దేవస్థానాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించినట్లు దేవస్థానం పాలకమండలి ద్వారా తెలిసింది,అంతకుముందు సమాచారం తెలియగానే దేవస్థానం ఫౌండర్ చైర్మన్ భాస్కరాయుని ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు,కార్తీక మాసంలో చాకరిమెట్ల దేవస్థానాన్ని దర్శించుకున్న భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు గుర్తించి దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మను శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి ప్రత్యేకంగా అభినందించారు చాకరిమెట్ల దేవస్థానం అభివృద్ధిలో ఆంజనేయ శర్మ పాత్ర కీలకమైందని శ్రీ మాధవానంద స్వామి వారు అభివర్ణించారు,ఈ సందర్భంగా పక్కనే ఉన్న సీతారామచంద్రస్వామి దేవస్థానాన్ని కూడా శ్రీ శ్రీ శ్రీ మాధవానంద స్వామి వారు దర్శించుకుని పూజలు నిర్వహించారు,శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానానికి తరలివచ్చిన భక్తులందరూ ఆంజనేయస్వామి దర్శనం అనంతరం శ్రీశ్రీశ్రీ మాధవనంద స్వామి ఆశీస్సులు కూడా తీసుకున్నారు,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం పాలకమండలి అన్ని సౌకర్యాలును కల్పించింది,దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ, కార్యనిర్వాహణాధికారి సారా శ్రీనివాస్,ఆధ్వర్యంలో పర్యవేక్షించారు వచ్చిన భక్తులు శ్రీ సహకారాంజనేయ స్వామి వారికి అభిషేకం చందనం ఆకు



పూజ అర్చనలు తదితర పూజలతో పాటు, సత్యనారాయణ స్వామి వ్రతాల మండపంలో వ్రతాలు నిర్వహించుకుని మొక్కులు చెల్లించుకున్నారు,భక్తులందరికీ దేవస్థానం పాలకమండలి అన్నదాన వితరణ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు దేవ దత్తు శర్మ,అర్చకులు దేవిశ్రీ శర్మ,శ్రీ వాత్సవ శర్మ,శ్రీ హర్ష శర్మ,జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ,సిబ్బంది,తదితరులు ఉన్నారు,




## గరిబోల్ల పక్షపాతి ఇందిరమ్మ

**అందోలు, నవంబర్19, (ప్రజాజ్యోతి):** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భముగా జోగిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఇందిరాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాల వేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు డాకూరి వెంకటేశం, మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు లు మాట్లాడుతూ.. దేశములో గరీభీ హటావో అనే నినాదంతో బడుగు వర్గాలు అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన ఘనత ఇందిరమ్మకే దక్కుతుంది. ఆమె మెదక్ పార్లమెంట్ సభ్యురాలిగా గెలిచి ప్రధాని అయిందని మేడం మెదక్ జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసింది అన్నారు. ఆమె హయాములో మెదక్ జిల్లాలో బిడిఎల్, ఓడిఎఫ్ వంటి భారీ కర్మాగారాలు ఏర్పాటు చేసి ఇక్కడి యువతకు వేల ఉద్యోగాలు కల్పించారు. పేదలకు ఇళ్లు స్థలాలు ఇచ్చి ఆదుకున్నారు. సీలింగ్ ద్వారా పెద్ద భూస్వాముల నుండి భూమి తీసుకొని భూమి లేని నిరుపేద రైతులకు భూములు ఇచ్చి రైతుల, గారిబోళ్ళ పక్షపాతిగా నిలిచారు అన్నారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ జి.మల్లయ్య, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్ లక్ష్మణ్, శరత్ బాబు, ఆత్మ కమిటీ, డైరెక్టర్ లు యాదయ్య, ఖలీద్, నాయకులు డాకూరి శ్రీనివాస్, కోశికే రాజశేఖర్, బేగరి అనిల్, ఆకుల నందు, పోచయ్య, జీషాన్, చోటు, అడ్డు, నశీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్,నవంబర్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )** బుధవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ శాఖ డివిజన్ అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించిన శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ గ్రామా లలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న కరెంట్ వైర్లు, స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్ ల యొక్క మరమ్మతులను వెంటనే చేపట్టి, అలాగే అవసరమైన గ్రామాల్లో నూతన స్థంభాలులో ఒల్టేజిలుగా ఉన్న గ్రామాలు తండాలో అదనంగా సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాట్లు చేసి రైతులకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పాక్స్ చైర్మన్ మచ్చెందర్, చిన్న రెడ్డి, రాథోడ్ భీమ్ రావు నాయక్, తదితర నాయకులు విద్యుత్ అధికారులు డిఈ లక్ష్మీ నారాయణ, ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# పాడి క్లీనర్ల వినియోగంతో నాణ్యమైన ధాన్యం





### ఆధునిక పాడి క్లీనర్లతో వరి సేకరణ

### రైతులకు లాభాలు, నాణ్యతకు హామీ

### 1. 40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ 186.40 కోట్ల చెల్లింపులు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్19**

కౌడిపల్లి మండలం రాయిలాపూర్ వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ సందర్శించారు. కౌడిపల్లి మండలం రాయిలాపూర్ గ్రామం లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. రైతులకు పారదర్శకంగా, నష్టాలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధానంపై సూచనలు సలహాలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో వరి సేకరణ ప్రక్రియ కీలక భూమిక పోషిస్తోంది. అని వివరించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగు తున్నాయన్నారు. గత సంవత్సరం ఇదే నెలలో 16,060 మంది రైతుల నుంచి 90.728 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ 56.12 కోట్ల చెల్లించగా...ప్రస్తుత సీజన్ కి... ఇప్పటివరకు 37,117 మంది రైతుల నుండి 1.40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ 186.40 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు. గతంలో కంటే మెరుగ్గా ధాన్యం కొనుగోలు జరుగుతుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులు తెచ్చిన వడ్లను ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసి తూకం వేయడం జరుగుతోందని, ఈ విధానం వల్ల ధాన్యంలో ఉన్న ధూళి, ఇతర అశుద్ధ పదార్థాలు తొలగిపోయి రైతులకు తూకం నష్టాలు గణనీయంగా తగ్గుతున్నాయని కలెక్టర్ తెలిపారు.ఇప్పటి వరకు 37,117 మంది రైతుల నుండి మొత్తం1.40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి సేకరించిన ధాన్యాన్ని లారీల ద్వారా రైస్ మిల్లులకు పంపినట్లు ధాన్య రుసుములు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేయడం వల్ల రైతులకు ప్రతీ క్వింటాలు పై 1 కిలో 500 గ్రాముల వరకు ఆదా అవుతుందని అన్నారు.ఈ సందర్భం గా ఈ విధానం అత్యంత ప్రయోజనకరమని పేర్కొని, ప్రతి రైతు తప్పనిసరిగా (ప్యాడి క్లీనర్ వినియోగం) చేయాలని సూచించారు. పాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసేందుకు రైతులు మరింత ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణం గా శుభ్రమైన ధాన్యం అందుబాటు వంటి ప్రయోజనాలు లభిస్తున్నాయన్నారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో

**కల్హే ర్. 19. నవంబర్ ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సమన్వయకర్త పల్లవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బేటి బచావో బేటి పడావో. బాల్య వివాహ నిర్మూలన చట్టం గురించి మరియు బేటి బచావో బేటి పడావో ప్రతిజ్ఞ ప్రభుత్వ జూనియర్ కళాశాల కల్హేర్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్హేరులో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.



ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త పల్లవి మాట్లాడుతూ బాల్యవివాహాలు నిర్వహిస్తే ప్రభుత్వ పరంగా చర్యలు వివరించారు ఆడపిల్లలను రక్షించి చదివించవలసిన బాధ్యత సమాజంపై ఉందని తెలియజేశారు. అదేవిధంగా లింగ వివక్షత లింగ సమానత్వం గురించి వివరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రవి గౌడ్ మాట్లాడుతూ ఫోక్సో చట్టం గురించి మరియు మాదకద్రవ్యాల నిర్మూలన బెట్టింగ్ యాప్స్ వల్ల కలిగే దుష్పరిమానాలను వివరించారు. కల్హేర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీమతి జాబా మాట్లాడుతూ పిల్లలు మరియు సరైన పోషకాహారంతో రక్తహీనతను అరికట్టవచ్చని తెలియజేశారు ఆడపిల్లలు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు గారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యా యులు సంజీవ్ గారు, మహిళా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ మరియు ఫైనాన్షియల్ స్పెషలిస్ట్ మరియు అధ్యాపక బృందం పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తల క్షేమం కోసం నిరంతరం కృషి చేస్తా

### మాజీ ఎమ్మెల్యే ఎం భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి)సంగారెడ్డి జిల్లా** నారాయణఖేడ్ మండలం అబ్బెంద కిందితండాకు చెందిన పరశురాం ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ధైర్యాన్ని చెప్పి అండగా ఉంటానని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.....బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజల క్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో ఖేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, నాయకులు నందు పటేల్, దేవి సింగ్, రాములు నాయక్, రవీందర్ నాయక్, బాల్య నాయక్, నారాయణ, మల్గొండ, వెంకట్, రాంసింగ్, దమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గరీబ్ హటావో దేశ్ బచావో ఇందిరమ్మ పథకాలతో ప్రజల గుండెల్లో వెలుగు ఎంపీ సోదరుసు నగేష్ షెట్కార్

**నారాయణఖేడ్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా**
నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని జహీరాబాద్ ఎంపీ సురేశ్‌కుమార్ షెట్కార్ సగృహంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ సోదరుడు నాగేష్ షెట్కార్, ఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇందిరా గాంధీ ఫొటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగేష్ షెట్కార్ మాట్లాడుతూగరీబ్ హటావో దేశ్ బచావో ఇందిరమ్మ పథకాలతో ప్రజల గుండెల్లో వెలుగు నింపాయని ఎంపీ సోదరుసు నగేష్ షెట్కార్ తెలిపారు. గరీబ్ హటావో పథకాలు తెచ్చి నేటికీ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారన్నారు. "ఇందిరా గాంధీ భారత రాజకీయాలలో అపూర్వమైన నాయకత్వం కనబరిచారన్నారు. దేశ అభివృద్ధి, జాతీయ ఏకత కోసం ఆమె చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఆమె చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతుందన్నారు. గ్రామీణ ప్రజల అభ్యున్నతే మా పార్టీ ప్రధాన ధ్యేయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



### కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం అందివ్వాలి.

### గ్రామపంచాయతీ కార్మికులకు అందని సబ్బులు,సరుకులు

**కొండాపూర్ ప్రజా జ్యోతి** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తొలగించాలంటూ బుధవారం సిఐటియు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. సిఐటియు ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం మండల నాయకులు కే రాజయ్య మాట్లాడుతూ.. జీవో నెంబర్ 51 సంవరించి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి పాత కేటగిర్లన్నిటిని కొనసాగించాలి గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం అందించే సరుకులు, సబ్బులు, బెల్లం, సంవత్సరానికి రెండు జతలు బట్టలు, బూట్లు,నూనె,ప్రతి కార్మికుడికి 500 మంది చొప్పున ఒక కార్మికుడికి రూ. 9,500 జీతం ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. సభలో పంచాయతీ కార్మికులతో చర్చిస్తుండగా వారికి అవి ఏమి అందడం లేదని, వచ్చే జీతం లో కూడా కొందరికి కోసమేరుపులాగా స్థానిక అధికారులు వెయ్యి రూపాయలు కట్ చేస్తున్నారని తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. వెంటనే వారికి అంతే ఇవ్వాల్సిన సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికునికి మంజూరు చేయాలి ఆరోగ్యానికి గురి అయి చనిపోయిన కార్మికుడికి దాన సంస్కారాల కింద 20వేల రూపాయలు పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తే 20 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలి వారి స్థానంలో కుటుంబీకులనే పనిలో పెట్టుకోవాలి రిటర్మెంట్ బెనిఫిట్ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు గ్రామపంచాయతీ కలిగించాలి కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చినటువంటి వాగ్దానాలు తూచా తప్పకుండా అమలు చేయాలి వారికి జీతం తక్కువ అంటే అందులో పట్టుకొని ఇవ్వడం దుర్మార్గమని అన్నారు.
ప్రతి ఒక్క కార్మికుడికి ఈఎస్ఐపీఎఫ్, ఇన్సూరెన్స్ లు చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు విజేందర్, వెంకయ్య, సంజీవులు, గ్రామపంచాయతీ కార్మికులు కవిత, సుశీల, శాంతమ్మ, రాజు, యాదయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కులదురహంకారం వల్లే రాజశేఖర్ హత్య, పోలీసుల నిర్లక్ష్యం వల్లనే




### సింగిల్ జడ్జితో విచారణ జరపాలి. కే వి పి ఎస్. జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు .

### కులాంతర వివాహ రక్షణ చట్టం తేవాల్సిందే..

**కల్హే ర్. 19. నవంబర్ట ప్రజా జ్యోతి.**
సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కుల వివక్షణ పోరాడ సమితి జిల్లా ఉపాధ్యక్షులు కొట్టారి నరసింహులు మాట్లాడుతూ
మొయినాబాద్, టషాద్ నగర్ ఊపోలీసుల నిర్లక్ష్యం కులోన్మాదులుగా వ్యవహరించిన కొందరు వ్యక్తులు అత్యంత అమానవీయ క్రూరత్వానికి దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ హత్య జరిగిందనీ తక్షణమే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని నిందితులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు.
అంబేద్కర్ భవన్ లోఅంబేద్కర్ భవన్ లో మాట్లాడుతూ మాట్లాడుతూ ఎర్ర రాజశేఖర్ కులదురహంకార హత్యను ఖండిస్తూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు మాట్లాడుతూ దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడి అత్యంత దారుణంగా సజీవదహనం చేయడం ఘోరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజుల క్రితమే ఈ కేసు వ్యవహారం పోలీసులు దృష్టిలో ఉన్నప్పటికీ బాధితుడి కుటుంబాన్నే మోయినాబాద్ షాద్ నగర్ పోలీసులు బాధితులను బెదిరించడం, పెళ్లికి నిరాకరించడం జరిగిందన్నారు. వెంకటేష్(అమ్మాయి తండ్రి) మృతుడి ఇంటికి వెళ్లి రాజశేఖర్ ను బయటికి తీసుకు వెళ్లినప్పుడే అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిందని, అయినప్పటికీ విచారణలో నిర్లక్ష్యం చేయడం వల్ల రాజశేఖర్ మరణించాడని పేర్కొన్నారు. తమ్ముడు ప్రేమకు సంబంధించి అన్నను ఒకవైపు పోలీసులు వేధించడం, మరోవైపు యువతి తండ్రి హత్యకు పాల్పడడం అత్యంత దారుణం అన్నారు.రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆసిఫాబాద్లో శ్రావణి హత్య కూడా జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికి 142 కుల దురహంకార హత్యలు జరిగాయని అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రి గాని ఈ వ్యవహారంపై స్పందించకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా దీనిపై శాసనసభలో చర్చించి కులాంతర వివాహాల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నిందితులను కఠినంగా శిక్షించకపోతే పోలీసు కార్యాలయాలను ముట్టడించడానికి కూడా వెనుకాడమని స్పష్టం చేశారు. రాజశేఖర్ కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని అన్నారు. అదేవిధంగా వారి కుటుంబానికి రూ. 50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజశేఖర్ భార్య కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు .పోలీసులు ఇకనైనా దళితులకు రక్షణ కల్పించకపోతే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రత్యేకంగా కులాంతర వివాహిత రక్షణ చట్టం కోసం నిర్వహించాలని డిమాండ్ చేశారు. హిందూ ధర్మం పేరుతో ప్రతీ రోజు మత విద్వేషాలు రెచ్చగొట్టే కేంద్రమంత్రి బండి సంజయ్ ఎల్లంపల్లిలో ఎర్ర రాజశేఖర్ ను ముస్లింలు క్రైస్తవులు చంపలేదని అగ్రకుల హిందువులు చంపితే దళితుడు మరణించారని చెప్పారు 142 కుల దురహంకార హత్యల్లో బిజెపి కేవలం ఒకే చోట మాత్రమే స్పందించిందన్నారు అక్కడ కూడా తమ రాజకీయ లబ్ధి కోసం మత విద్వేషాలు రెచ్చగొట్టడం కోసమే ప్రయత్నం చేసిందని మిగతా 141 కుల దురహంకార హత్యల్లో నిందితుల తరపున బిజెపి నిలబడిందన్నారు. ఫాస్ట్ ట్రాక్కోర్టు ఏర్పాటు చేయాలని సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని చేశారు కెవిపియస్ జిల్లా సహాయ కార్యదర్శి యస్ గణపతి, యు వజన సంఘం డివిజన్ నాయకులు శివనంద్, నర్సింలు, మచ్చుందర్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## హరినామ పండరి పురం.సప్త ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న . డాక్టర్ డి. ఓం ప్రకాష్



**కల్హే ర్. 19. నవంబర్ ప్రజా జ్యోతి..**
సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం ఉట్పల్లిలో గత వారం రోజుల పాటు నిర్వహించిన అఖండ హరినామ సప్త ముగింపు కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ప్రముఖ సామాజిక సేవకర్త డాక్టర్ డి. ఓం ప్రకాష్ పాల్గొన్నారు.
కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ గురువు ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు. సుమారు 20 సంవత్సరాలుగా నిరంతరంగా ఈ పూజా కార్యక్రమాలు కొనసాగుతుండటం ప్రత్యేకత. భక్తులతో ఆలయం కిటకిటలాడిన దృశ్యం విశేషంగా నిలిచింది.కార్యక్రమంలో ప్రకాష్ స్వామి, రవీందర్, అశోక్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 19
తోటి స్నేహితుడు హఠాన్మరణం చెందడంతో మృతుని కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సాయం అందజేశారు మండల పరిధి ధర్మసాగర్ గ్రామానికి చెందిన చిత్తారి కాళిదాసు 40 గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు కాళిదాస్ అంత్యక్రియలు బుధవారం ధర్మసాగర్ గ్రామంలో నిర్వహించారు. కాళిదాసు స్నేహితులు 1999 2000 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ అందరూ కలిసి వాట్సాప్ గ్రూప్ ద్వారా ఒకటై 30 వేల రూపాయల నగదును కాళిదాస్ భార్య పుష్పకు అందజేశారు. కాళిదాసు కు ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు ఉన్నారు .చిన్న వయసులో కాళిదాస్ ఆకాల మరణం బాధిస్తుందని స్నేహితులు అన్నారు .కుటుంబానికి అండగా ఉంటామని స్నేహితులు భరోసా కల్పించారు. మిత్రులు చంద్రం కృష్ణ గౌడ్, అప్పటి సంతోష్ కుమార్ సందేగళ్ళ మల్లేష్, శరత్ కుమార్,, రమేష్ సహకారంతో నర్సింలు గౌడ్ ,వెంకటేష్ రమేష్ , నర్సింలు, వడ్ల భిక్షపతి, బండమీది శంకర్ గౌడ్ , పోచగౌడ్ , లు అందజేశారు.

# 2026 నాటికి 87% శాతం భారతీయులకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం

### భారతీయ మార్కెట్లో అమ్ముతున్న పాలు దాదాపుగా కల్తీ పాలు

**జహీరాబాద్, నవంబర్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )**భారతదేశం లో విక్రయించే పాలలో 68.7% శాతం కల్తీ జరుగుతుంది వీటిని వాడటం వలన డబ్లు హెచ్ ఓ 2026నాటికి 87% శాతం మంది క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని చెప్పింది. ఈ కల్తీ పాలను నియంత్రించకపోతే భారతదేశం క్యాన్సర్ బారిన పడటం ఖాయం. కేవలం సిటీల లోనే కాదు ప్రతి పల్లెటూర్లలో ఈ కల్తీ పాల వ్యాపారం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. యూరియా, పెట్రోలియమ్ ప్రోడక్ట్ లతో తయారు చేస్తున్నారు. అక్రమ సంపాదనే ధ్యేయం. అధికారులే కాదు వీటిని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉంది.
అసలు ఎన్ని పాలిచ్చే గేదెలు, ఆవులు ఉన్నాయి. ఎంత పాలు ఉత్పత్తి అవు తున్నాయి. ఇన్ని పాలు ఎలా వస్తున్నాయి. అనే ఆలోచన ఎవరికీ రాకపోవడం ఆశ్చర్యమే కాదు బాధాకరం కూడా అని ఖండించడం జరిగింది. ఏఐటిఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వినయ్ పవర్, జాగో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యవర్గ సభ్యులు



మోహమ్మద్ ఇమ్రాన్, మాదినం శివప్రసాద్ ప్యార్ల దశరథ్, తదితరులు ఉన్నారు.



## ఖేడ్ లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

నవంబర్ 19 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్ రాయి పల్లి భారత రోడ్ లోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో ఘనంగా భారీ ఎత్తున రాజ్యాంగ దినోత్సవం నిర్వహించనున్నట్లు నారాయణఖేడ్ మేధావి వర్గం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ ఖాసీం, రేంజర్ల రాజేష్,మందాల భాస్కర్ కళాకారులు తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు, యువకులు, ఉపాధ్యాయులు, మేధావులు, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని రాజ్యాంగ విలువలను, సమానత్వ స్ఫూర్తిని మరొకసారి ప్రజల్లో ప్రతిధ్వనింపజేయాలనికోరారు.

## విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్,నవంబర్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )బుధవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ శాఖ డివిజన్ అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించిన కొనింటి మాణిక్ రావు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న కరెంట్ వైర్లు, స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్ ల యొక్క మరమ్మతులను వెంటనే చేపట్టి, గ్రామాల్లో నూతన స్థంభాలలో ఓల్టేజిలుగా ఉన్న గ్రామాలు తండాలో అదనంగా సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పాక్స్ చైర్మన్ మచ్చేందర్, చిన్న రెడ్డి, రాథోడ్ భీమ్ రావు నాయక్, తదితర నాయకులు విద్యుత్ అధికారులు డిఈ లక్ష్మీ నారాయణ, ఏఈ లు,తదితరులు పాల్గొన్నారు.

## కోహీర్ నుండి పైడిగుమ్మల్ కు రోడ్డు వేయండి

**జహీరాబాద్, నవంబర్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ కోహీర్ నుండి పైడిగుమ్మల్ కు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిపోయింది కోహీర్ నుండి పైడిగుమ్మల్ కు రెండు కిలోమీటర్లు మాత్రమే కానీ ఆ రోడ్డులో ప్రయాణం చేయడానికి కనీసం ముప్పై నిముషాలు పడుతుంది మరి ముఖ్యంగా ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆటో డ్రైవర్లు అంత బుధవారం ఆటో బందుకు పిలుపు నిచ్చారు. గ్రామ మాజీ ఏం పి టి సి. బి.జ్ఞానారత్నం కల్పించుకొని, కోహీర్ నుండి పైడిగుమ్మల్ కు రోడ్డు గత సంవత్సరం ప్రభుత్వం సుమారు ఒక కోటి ఇరవై లక్షలు మంజూరు చేసిందన్నారు. త్వరలోనే కంటాక్టర్లతో మాట్లాడి సమస్య తీరుస్తాం అన్నారు. అప్పటి వరకు తాత్కా లికంగా రోడ్డు చేయిస్తాం అన్నారు దాంతో ఆటో డ్రైవర్లు అతనికి కృతజ్ఞతలు తెలియజేసారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకంలో కొరత ఉండకూడదు





**హరిదాస్పూర్ పాఠశాల ఆకస్మిక తనిఖీ.**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావడంతో మండల తాసిల్దార్ అశోక్ కొనుగోలు కేంద్రాల వద్ద ఆకస్మిక తనిఖీ చేసి రైతులతో మాట్లాడారు. తూకం ఏ విధంగా చేస్తున్నారని సొసైటీ కేంద్రాల్లో అడిగి తెలుసుకున్నారు. తూకం విషయంలో రైతులను మోసం చేయొద్దని తెలిపారు. అలాగే హరిదాస్ పూర్ ప్రైమరీ పాఠశాలను బుధవారం మండల తహశీల్దార్ అశోక్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల హాజరు రికార్డులను పరిశీలించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు అనిత, ఉపాధ్యాయులు ఉన్నారు.

# బీసీల ద్రోహి కాంగ్రెస్ .. బీసీలను నమ్మించి మోసం

### 42 శాతం రిజర్వేషన్లను పార్టీ పరంగా ఇస్తే ఒప్పుకునే ప్రసక్తే లేదు బీసీ రిజర్వేషన్ న్యాయంగా చట్టబద్ధంగా ఇవ్వాలి

### తెలంగాణ బీసీ సంక్షేమ సమితి విద్యార్థి విభాగం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జట్గొండ మారుతి



**జహీరాబాద్, నవంబర్ 19( ప్రజా జ్యోతి న్యూస్** )బీసీలను మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని తెలంగాణ బీసీ సంక్షేమ సమితి విద్యార్థి విభాగం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జట్గొండ మారుతి మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి బీసీలకు 42% శాతం రిజర్వేషన్లను పార్టీ పరంగా ఇస్తే ఒప్పుకునే ప్రసక్తేలేదని, చట్టబద్ధంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల కపట ప్రేమ చూస్తున్నా రని తప్పుపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస జ్ఞానం లేదని, రొండున్నర కోట్ల బీసీల మనోభావాలతో చెలగాటం ఆడుతూ వారిని రాజకీయ ఆస్త్రాలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కేవలం బీసీ ఓట్లను కొల్లగొట్టేందుకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన ఒక వాగ్దానాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలబెట్టుకోవడం లేదని ప్రశ్నించారు.కేవలం కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలు, చట్టం కోర్టులో నిలవకుండా వ్యవహరించిన తీరు వల్లనే బీసీలకు 42% శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయిం దన్నారు. కేంద్రం మెడలు వంచి రిజర్వేషన్లు సాధిస్తామన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారో తెలుపాలన్నారు. మోది బడే భాయ్ ముందు రేవంత్ రెడ్డి మోకరిల్లా రాని. బీసీల పట్ల రేవంత్ రెడ్డికి ప్రేమ ఉంటే ఒక్కసారి కూడా ప్రధాని మోదీ తో రేవంత్ రెడ్డి ఎందుకు చర్చించలేదన్నారు. 42% బీసీ రిజర్వేషన్ల అమలులో చట్టబద్ధతలను సీఎం రేవంత్ రెడ్డి పరిగణనలోకి తీసుకోలేదని.. తెలంగాణ సీఎం రాజకీయంగా, పరిపాలనా పరంగా, ఆర్థికంగా విఫలమయ్యారు. కుల గణనను మొదలుకుని జీవో దాకా రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో అడుగడుగున చేసినదంతా మోసం, దగా, నయవంచన తప్ప మరొకటి లేదన్నారు. అసెంబ్లీలో పాస్ చేసిన బిల్లులను ఆమోదింప జేసుకునేందుకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాల్సింది పోయి, ఏకపక్షంగా దేశ రాజధానికి వెళ్లి ధర్నా పేరిట కేవలం నాటకా లాడారని తప్పుపట్టారు. రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగానే ఆర్డినెన్స్ పేరిట కొంత కాలం హంగామా చేసి..న్యాయస్థానాల్లో నిలబడని జీఓతో కేవలం బీసీలఓటు బ్యాంకు కోసం రేవంత్ రెడ్డి మభ్యపెట్టారని ఆయన అన్నారు. బీసీలకు చట్టబద్ధంగా 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీని తుంగలో తొక్కి పార్టీ పరంగా ఇస్తామని ప్రతిపాదనలు తెరపైకి తెచ్చిన నాడే కాంగ్రెస్ మోసం బయట పడిందన్నారు.సర్పంచ్ ఎన్నికలో పార్టీ గుర్తులే ఉండనపుడు కాంగ్రెస్ పార్టీ ఎలా పార్టీ పరంగా 42% రిజర్వేషన్స్ ఇస్తారని ప్రశ్నించారు. గ్రామ సర్పంచ్ ఎన్నికలను నిర్వహించకుండా రెండు సంవత్సరాలు కాలయాపన చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఇప్పటికే పల్లెల్లో పాలన పడకేసి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే చట్టబద్ధంగా బీసీ రిజర్వేషన్ల కలిపించి ఎన్నికలు నిర్వహించాలనీ తెలంగాణ బీసీ సంక్షేమ సమితి విద్యార్థి విభాగం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులుజట్గొండ మారుతి సవాలు విసిరారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ , తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు బీసీ రిజర్వేషన్ల పై ఎందుకు ప్రస్తా వన చేయలేదుని తప్పుపట్టారు. రాజ్యాంగ సవరణ చేసి, తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అఖిల పక్షాన్ని ప్రధానమంత్రి వద్దకు తీసుకువెళ్లాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. రేవంత్ రెడ్డికి బీసీల పట్ల చిత్త శుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ల అంశం తేలేవరకు ఢిల్లీలో పోరాడాలన్నారు. బీసీలను నమ్మించి మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం బీసీ రిజర్వేషన్ల లో ఒక్క శాతం రిజర్వేషన్ వెనక్కు పోయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర పరిణా మాలు ఎదుర్కోవాల్సి వస్తుందనీ తెలంగాణ బీసీ సంక్షేమ సమితి విద్యార్థి విభాగం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జట్గొండ మారుతి హెచ్చరించారు.